TGTEL/26/A5513


# వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 64 | 02 సోమవారం నవంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

## దూసుకొస్తున్న 'మురసు' తుపాను..

### ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం!

- నవంబర్ 2న అర్ధరాత్రి నెల్లూరు-నర్సాపురం మధ్య తీరం దాటే అవకాశం
- కోస్తాంధ్ర, తెలంగాణ, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్ష సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని భారత వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక




## గేట్లు మూసేయండి..

### రాప్తాడు ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ కీలక ఆదేశాలు

- బెంగళూరు ఆసుపత్రిలో రాప్తాడు బాధితురాలిని పరామర్శించిన మంత్రి లోకేశ్
- విద్యార్థుల భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టీకరణ
- పాఠశాలల్లో మొదటి పీరియడ్ తర్వాత గేట్లు మూసివేయాలని నిర్ణయం
- బాలికను సొంత కూతురిలా చూసుకుంటామని కుటుంబానికి భరోసా
- నిందితుడిపై కఠిన చర్యలు తప్పవని, ఉపేక్షించేది లేదని వెల్లడి



## 'జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ'..

- జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి జైలుకు పంపిస్తామన్న రాహుల్
- 'ఆయన తర్వాత మీ వంతే' అంటూ ప్రధానికి హెచ్చరిక

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనను పదవి నుంచి తొలగించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత తమ పోరాటం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన భారీ ర్యాలీలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు."జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ" అంటూ ప్రధానిని ఉద్దేశించి హెచ్చరించారు. జ్ఞానేశ్ కుమార్ లేకపోతే మోదీ ప్రధాని, అమిత్ షా హోంమంత్రి అయ్యేవారు కాదని వ్యాఖ్యానించారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఈవీఎంల ద్వారా కూడా ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. మధ్యప్రదేశ్, హర్యానాల్లోనే కేంద్రీకృతమవుతోందని రాహుల్ విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు తగిన ప్రతిఫలం దక్కాలని, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు రావాలని అన్నారు. యువత, మహిళలు, కార్మికులు, రైతులకు హక్కులు దక్కడం లేదని ఆరోపించారు. దేశం ఇద్దరు ముగ్గురు సంపన్నుల సొత్తు కాదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలని స్పష్టం చేశారు.అందరూ స్వేచ్ఛగా జీవిస్తూ, తమ కష్టానికి తగిన ఫలితం పొందే భారతదేశం కావాలని ఆకాంక్షించారు. తనకు మతం కంటే ప్రతి భారతీయుడి గొంతుకే ముఖ్యమని చెప్పారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లపై తనకు వ్యక్తిగత ద్వేషం లేదని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయబోమని అన్నారు. ప్రేమ, అహింస మార్గంలోనే పోరాడతామని, అయితే రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి మాత్రం అనుమతించబోమని హెచ్చరించారు.ఈ ఆందోళన ఏ ఒక్క పార్టీ కోసం కాదని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసమని ఇండియా కూటమి నేతలు చెబుతున్నారు. మరోవైపు, ఎన్నికల సంఘం మాత్రం ఓటర్ల జాబితా సవరణలో అనర్హులు, మరణించినవారు, వేరే ప్రాంతాలకు వెళ్లిపోయినవారు, నకిలీ పేర్లను గుర్తించి తొలగిస్తున్నామని వివరిస్తోంది. సవరణలో గుర్తించిన 13.39 కోట్ల పేర్లన్నీ అర్హులైన ఓటర్ల తొలగింపుగా భావించరాదని స్పష్టం చేసింది. పేర్లు తొలగించిన, అర్హులైన ఓటర్లు నిబంధనల ప్రకారం మళ్లీ నమోదు చేసుకోవచ్చని తెలిపింది.



### - ఢిల్లీ సభలో రాహుల్ గాంధీ



## 'ఓట్ చోరీ'పై నిరసన..

**రాహుల్, రేవంత్‌పై కేటీఆర్ ఘాటు సెటైర్లు**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు (కేటీఆర్) ధ్వజమెత్తారు. 'ఓట్ల చోరీ' ఆరోపణలపై నవంబర్ 1న ఢిల్లీలో 'ఇండియా' కూటమి తలపెట్టిన నిరసనను ఉద్దేశించి ఆయన సామాజిక మాధ్యమాల వేదికగా ఎద్దేవా చేశారు. ...మిగతా 2 లో...

## మోదీపై రేవంత్ రెడ్డి విమర్శలు

- ప్రధాని మోదీని రావణుడితో పోల్చిన సీఎం రేవంత్ రెడ్డి
- దేశవ్యాప్తంగా 13.5 కోట్ల ఓట్లను తొలగించారని వెల్లడి
- ఢిల్లీలో ఇండియా కూటమి నిరసన
- రేవంత్ వ్యాఖ్యలు అవమానకరం అంటూ బీజేపీ ఎదురుదాడి

### ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తోందని ఆరోపణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీని రావణుడితో పోల్చారు. ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఛలో ఢిల్లీ' నిరసన ర్యాలీ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో, తెలంగాణ నుంచి ఢిల్లీ వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను 'వానర సేన'గా అభివర్ణించారు.ఆదివారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రామాయణాన్ని ఉటంకించారు. "శ్రీలంకలో రావణుడిని ఓడించడానికి రాముడికి సహాయం చేయడానికి వానర సేన ఎలా తరలివెళ్లిందో, అదేవిధంగా రావణుడి లాంటి మోదీని ఓడించడానికి తెలంగాణ నుంచి మా వానర సేన ఢిల్లీకి వచ్చింది" అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితా నుంచి పేదల ఓట్లను తొలగించి, బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల ఓట్లను తొలగించారని, ఈ సంఖ్య 20 కోట్లకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళల ఓట్లను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన విమర్శించారు.కులం, మతం, భాష, ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీసి మోదీ మూడోసారి అధికారం చేపట్టారని, ఈ వర్గాలపై ఆయన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రేవంత్ దుయ్యబట్టారు.కాగా, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఆ వ్యాఖ్యలను 'అవమానకరమైనవి'గా ఖండించింది. ప్రజలను విభజించడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని, వారి చరిత్ర అంతా ఇదేనని ఆ పార్టీ ఎదురుదాడి చేసింది.





## ఇరాన్‌లో మరిన్ని లక్ష్యాలున్నాయ్:

### ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- ఇరాన్‌లో ఇంకా ఒకటి, రెండు లక్ష్యాలు మిగిలి ఉన్నాయన్న ట్రంప్
- వాటిని 10 నిమిషాల్లోనే పూర్తి చేస్తామని వ్యాఖ్య
- ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్
- భౌగోళిక పరిమితులు లేని ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరిక
- అమెరికా మధ్యంతర ఎన్నికల తర్వాత దాడులు జరగొచ్చన్న అంచనాలు

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరాన్‌లో ఇంకా ఒకటి రెండు లక్ష్యాలను ఛేదించాల్సి ఉందని. ...మిగతా 2 లో...

## భూగర్భంలో దాక్కున్నా బయటకు లాగుతాం..

### - సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు ఖర్గే హెచ్చరిక

- జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ఖర్గే డిమాండ్
- ఢిల్లీలో ఇండియా కూటమి 'ఢిల్లీ చలో' ర్యాలీ
- మోదీ, అమిత్ షాపై ఖర్గే ఆరోపణలు
- ఓట్ల చోరీతో ప్రభుత్వాలు ఏర్పడ్డాయని విమర్శ
- ఈడీ, సీబీఐలకు భయపడబోమని స్పష్టీకరణ



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన భూగర్భంలో దాక్కున్నా బయటకు తీసుకొస్తామని వ్యాఖ్యానించారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన 'ఢిల్లీ చలో' ర్యాలీలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సభ చరిత్రాత్మకమని అభివర్ణించిన ఖర్గే.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఆరోపణలు గుప్పించారు. యువత, మహిళలు, మైనారిటీల ఓటు హక్కులను హరించేందుకు వారు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. జ్ఞానేశ్‌రంలో నుంచి తొలగించాలని పిలుపునిచ్చారు. 'మోదీని తొలగించండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అని నినదించారు.మరోవైపు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కూడా ఈ ర్యాలీపై స్పందించారు. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన ఆందోళన కాదని, ప్రజల రాజ్యాంగ హక్కులను కాపాడేందుకేనని చెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించడం ఆమోదయోగ్యం కాదని ఆయన విమర్శించారు. ఎన్నికల జాబితా పూర్తిగా పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు.

## పులివెందులలో ఉద్రిక్తత

### ఆర్వో కార్యాలయం వద్ద జగన్ ధర్నా

- పులివెందుల మున్సిపల్ ఎన్నికలు ఉద్రిక్తం
- ఆర్వో కార్యాలయం ఎదుట ఏజెంట్లతో కలిసి ధర్నా
- టీడీపీ గూండాలు బూత్ కబ్జాలకు పాల్పడ్డారంటూ ఆరోపణ

పులివెందుల మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో తీవ్ర అక్రమాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ నిరసనకు దిగారు. వైఎస్ఆర్ జిల్లా పులివెందులలోని రిటర్నింగ్ అధికారి (ఆర్వో) కార్యాలయం ఎదుట ఆయన తన పార్టీకి చెందిన సుమారు 70 మంది ఏజెంట్లతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ పరిణామంతో పులివెందులలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.పోలింగ్ కేంద్రాల్లోకి తమ ఏజెంట్లను ఎందుకు అనుమతించడం లేదని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ...మిగతా 2 లో...



TGTEL/26/A5513
వార్తదీపిక

# సిద్దేశ్వరాలయంలో ఉజ్జయిని జగద్గురు ప్రత్యేక పూజలు

## రథోత్సవం, రుద్రాభిషేకం

## భక్తులకు జగద్గురు ఆశీర్వచనాలు






**జహీరాబాద్, నవంబర్ 1, వార్త దిపీక న్యూస్ :**

పట్టణంలోని సిద్దేశ్వరాలయంలో జంగమ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష బిల్వార్చన, అయ్యాచార దీక్షల మహోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఉజ్జయిని జగద్గురు రథోత్సవ ఊరేగింపు రాచన్న స్వామి ఆలయం నుంచి సిద్దేశ్వరాలయం వరకు కొనసాగింది. భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య రథోత్సవం నిర్వహించారు. అనంతరం సిద్దేశ్వరాలయంలో ఉజ్జయిని జగద్గురు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.

**వేదమంత్రోచ్ఛరణల మధ్య పూజలు**

ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, పాదపూజ కార్యక్రమాలను వేదమంత్రోచ్ఛరణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. జంగమ సమాజ ప్రతినిధులు, భక్తులు పూజల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

**భక్తులకు జగద్గురు ప్రవచనాలు**

ఈ సందర్భంగా ఉజ్జయిని పీఠాధిపతి భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనాలతో పాటు ఆశీర్వాచనం అందించారు. ధార్మిక కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. అయ్యాచార దీక్షలు స్వీకరించిన వారికి ఆశీర్వచనాలు అందజేశారు. వివిధ మఠాలకు చెందిన పీఠాధిపతులు సోమలింగ శివాచార్య, వీరేశ్వర శివాచార్య, శివయోగి శివాచార్య, వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, రాచయ్య స్వామి, సిద్ధయ్య స్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**భక్తులకు అన్నప్రసాద వితరణ**

మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు.జంగమ సమాజ ప్రతినిధులు, తాలూకా అధ్యక్షులు మల్చల్మా శ్రీనివాస్ స్వామి, పట్టణ అధ్యక్షులు మఠం శివ కుమార్, చంద్ర శేఖర్, బస్వరాజ్, శరణయ్య, ఉమాపతి, సంగమేశ్వర్ స్వామి, రాజకుమార్, రాజు, బస్వరాజ్, చెన్నయ్య స్వామి, మల్లికార్జున్ స్వామి, శివకుమార్, శశిధర్ స్వామి, నరేష్ స్వామి, మహారుద్రయ్య స్వామి అయ్యాచార దీక్షలు స్వీకరించిన భక్తులు, వివిధ ప్రాంతాలు కర్ణాటకలోని హుమ్నాబాద్, బీదర్, కల్బుర్గి,చించొళి తో పాటు హైదరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట, వికారాబాద్, తాండూర్, నారాయణ ఖేడ్, అందోల్ -జోగిపేట నుంచి వచ్చిన శివభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ‘ఓట్ చోరీ’పై నిరసన..

### రాహుల్, రేవంత్‌పై కేటీఆర్ ఘాటు సెటైర్లు

ఈ మేరకు కేటీఆర్ ‘ఎక్స్’ వేదికగా స్పందిస్తూ.. “‘ఓటుకు నోటు దొంగ’తో కలిసి ‘ఎమ్మెల్యేల దొంగ’ ఢిల్లీలో ‘ఓట్ల చోరీ’కి వ్యతిరేకంగా నిరసన చేయడం కాంగ్రెస్‌కే చెల్లింది” అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులను ప్రోత్సహించిన రాహుల్ గాంధీ, ఇప్పుడు ‘ఓటుకు నోటు’ కేసులో నిందితుడైన రేవంత్ రెడ్డితో కలిసి దేశంలో ఓట్ల దొంగతనం గురించి ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని విమరి శ్ంచారు. చెల్లింది” అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులను ప్రోత్సహించిన రాహుల్ గాంధీ, ఇప్పుడు ‘ఓటుకు నోటు’ కేసులో నిందితుడైన రేవంత్ రెడ్డితో కలిసి దేశంలో ఓట్ల దొంగతనం గురించి ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. “భారత ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి” అంటూ తన పోస్ట్‌ను ముగించారు.ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలో నిరసన చేపట్టనున్నాయి. కన్నాట్ ప్లేస్ నుంచి రాంలీలా మైదానం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు రాహుల్ గాంధీ ప్రకటించారు. అయితే, ఈ ర్యాలీకి ఎలాంటి అనుమతి తీసుకోలేదని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. ఈ నిరసనపై కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ స్పందిస్తూ.. గందరగోళం సృష్టించే బదులు గాంధేయ మార్గంలో శాంతియుతంగా నిరసన తెలపాలని సూచించారు

# పులివెందులలో ఉద్రిక్తత

### ఆర్వో కార్యాలయం వద్ద జగన్ ధర్నా

మొదటిపేజీ తరువాయి

అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన గూండాలు పోలింగ్ కేంద్రాలను తమ ఆధీనంలోకి తీసుకుని, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. అనేక పోలింగ్ బూత్‌లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయలేదని, బూత్ కబ్జాలు, రిగ్గింగ్‌తో యథేచ్ఛగా ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడ చూసినా టీడీపీ గూండాలే కనిపిస్తున్నారని వ్యాఖ్యానించారు.ఓటర్లను, ఏజెంట్లను, చివరకు మీడియా ప్రతినిధులను కూడా స్వేచ్ఛగా తిరగనివ్వడం లేదని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. “ఓ మాజీ ముఖ్యమంత్రిని కొట్టాం అనిపించుకోవాలనుకుంటే అలాగే చేయండి.. లాఠీచార్జి చేస్తే చేయండి.. మిగిలింది అదే కదా” అంటూ వ్యాఖ్యానించారు. పులివెందులలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగడం లేదని, ఓటమి భయంతోనే అధికార పక్షం ఇలాంటి అక్రమాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఇక్కడి పరిస్థితి బీహార్‌ను తలపిస్తోందని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకుని, ఎన్నికలను రద్దు చేసి రీపోలింగ్ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇరాన్‌లో మరిన్ని లక్ష్యాలున్నాయ్:

### ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తీవ్రంగా స్పందించారు. ఎలాంటి దుందుడుకు చర్యకైనా తక్షణమే, భౌగోళిక పరిమితులు లేకుండా బదులిస్తామని హెచ్చరించారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.శనివారం ఫ్లోరిడాలోని తన నివాసంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. “మేము వారి అణు సామర్థ్యాన్ని దెబ్బతీశాం. ఇంకా ఒకటి లేదా రెండు సైట్లను చూసుకోవాలి. పికాక్స్ మౌంటెయిన్ అనే ప్రాంతం ఉంది, దాన్ని చాలా వేగంగా పూర్తి చేయవచ్చు” అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ వారంలోనే దాడి ఉంటుందా? అని ఓ విలేకరి అడగ్గా.. “అలాంటి మూర్ఖపు ప్రశ్న ఎందుకు అడుగుతారు? ఒకవేళ నేను దాడి చేస్తే మీకు చెబుతానా?” అని ఆయన ప్రశ్నించారు. ఇరాన్‌తో చర్చలు బాగానే సాగుతున్నా, వారు నమ్మదగిన వారు కాదని అన్నారు.మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తన సైనిక కమాండర్లతసమావేశమయ్యారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇది ఆయన సైనిక అధికారులతో జరిపిన మొదటి అధికారిక సమావేశం. “ఏ స్థాయి లేదా ఏ రకమైన బెదిరింపైనా సరే.. తక్షణ, ప్రభావవంతమైన, భౌగోళిక పరిమితులు లేని ప్రతిస్పందన ఇవ్వాలి” అని ఆయన ఆదేశించినట్టు తెలుస్తోంది. అమెరికా–జియోనిస్ట్ శత్రువుకు చెందిన అన్ని రకాల ఆస్తులను లక్ష్యాల జాబితాలో చేర్చాలని కూడా ఆయన సూచించారు.ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన తర్వాత ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. జూన్‌లో ఓ ఒప్పందం కుదిరినప్పటికీ అది విఫలమైంది. నవంబర్ 3న అమెరికా మధ్యంతర ఎన్నికలు ముగిశాక కొత్త దాడులు జరగవచ్చని కొన్ని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. స్వల్పకాలిక, తీవ్రమైన సైనిక చర్యకు సిద్ధంగా ఉండాలని అమెరికా తమ గల్ఫ్ మిత్రదేశాలను హెచ్చరించినట్టు తెలిసింది. కాగా, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ.. ఇరాన్‌పై దాడి విషయంలో అధ్యక్షుడు ట్రంప్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, అయితే సైనిక లక్ష్యాలను సాధించగల సామర్థ్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు.

# మున్సిపల్ పోలింగ్ చాలావరకు ప్రశాంతం.. నివేదికల తర్వాతే రీపోలింగ్‌పై నిర్ణయం: ఎస్ఈసీ పునేఠా

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ స్వల్ప ఘటనలు మినహా చాలావరకు ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ కుమార్ పునేఠా వెల్లడించారు. పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని హింసాత్మక ఘటనలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీల నుంచి నివేదికలు అందిన తర్వాత రీపోలింగ్‌పై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 48.03 శాతం పోలింగ్ నమోదైందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలింగ్ సరళిని వివరించారు.పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించామని, ఉదయం నుంచి శ్రీకాకుళం, పల్నాడు, కడప సహా పలు జిల్లాల నుంచి వివిధ పార్టీల ప్రతినిధులు వచ్చి ఫిర్యాదులు అందజేశారని పునేఠా తెలిపారు. “ఉదయం 13,500 కెమెరాల ద్వారా వెబ్ కాస్టింగ్ పర్యవేక్షించాం. ప్రత్యేకించి పల్నాడు, అనంతపురం జిల్లాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందాయి. లా అండ్ ఆర్డర్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మూడు రోజుల క్రితమే కలెక్టర్లు, ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రశాంత వాతావరణం ఉంటేనే ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకుంటారు” అని ఆయన అన్నారు.మీడియా సమావేశానికి ముందు తాను నంద్యాల, కడప, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించినట్లు చెప్పారు. చాలా జిల్లాల్లో ఎలాంటి హింస జరగలేదని కలెక్టర్లు నివేదించినట్లు తెలిపారు.విజయవాడలోని 55వ వార్డులో సాంకేతిక కారణాల వల్ల పోలింగ్ రెండున్నర గంటలు ఆలస్యంగా ప్రారంభమైందని, దీంతో జిల్లా కలెక్టర్ అభ్యర్థన మేరకు అక్కడ పోలింగ్ సమయాన్ని సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు పొడిగించినట్లు పునేఠా వెల్లడించారు. ఓటర్లకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్‌కు ఉన్న అధికారాలను ఉపయోగించి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన ఘటనలపై పోలింగ్ సిబ్బంది సాయంత్రం రిసెప్షన్ సెంటర్లకు చేరుకున్నాక, ప్రిసైడింగ్ అధికారుల (పీవో) నుంచి లిఖితపూర్వక నివేదికలు తీసుకుంటామని ఎస్ఈసీ స్పష్టం చేశారు. “నివేదికలు, వెబ్ కాస్టింగ్ ఫుటేజీని పరిశీలించి, ఫిర్యాదుల్లో వాస్తవం ఉందని తేలితే తక్షణమే రీపోలింగ్‌పై ఆదేశాలు జారీ చేస్తాం. రేపు రీపోలింగ్ నిర్వహించి, ఎల్లుండి కౌంటింగ్ చేపట్టాల్సి ఉన్నందున ఈరోజే నిర్ణయం ఉంటుంది. కేవలం ఆరోపణలు, ఫిర్యాదుల ఆధారంగా ఆదేశాలివ్వలేను. నేను ఇచ్చే ప్రతి ఉత్తర్వు న్యాయసమీక్షకు లోబడి ఉంటుంది. కలెక్టర్, ఎస్పీ నుంచి ఆధారం వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాను,” అని పునేఠా వివరించారు.గతంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న అన్నమయ్య జిల్లాలో ఈసారి పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, మదనపల్లెలో కేవలం మూడు చిన్న ఫిర్యాదులు మాత్రమే వచ్చాయని కలెక్టర్ తెలిపినట్లు చెప్పారు. పులివెందులలో జరిగిన ఒక ఘటనపై నివేదిక అందాల్సి ఉందన్నారు. 70 చోట్ల వైసీపీ ఏజెంట్లు లేరన్న ఫిర్యాదుపై వెంటనే స్పందించి, వారికి పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని ఎస్పీని ఆదేశించినట్లు తెలిపారు. తాను నిష్పక్షపాతంగా, నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నానని, టీడీపీ, వైసీపీ రెండు పార్టీలూ తనపై ఫిర్యాదులు చేస్తున్నాయంటే తాను ఎవరికీ కొమ్ము కాయడం లేదని అర్థమని పునేఠా వ్యాఖ్యానించారు. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 63.8 శాతం పోలింగ్ నమోదైందని, ఈసారి తుది పోలింగ్ శాతం వివరాలు సోమవారానికి వెల్లడవుతాయని ఆయన తెలిపారు.

# గేట్లు మూసేయండి..

### రాప్తాడు ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ కీలక ఆదేశాలు

రాష్ట్రంలోని పాఠశాలల్లో విద్యార్థుల భద్రతను పటిష్ఠం చేసే దిశగా ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి పాఠశాలలో మొదటి పీరియడ్ ప్రారంభమైన వెంటనే తప్పనిసరిగా గేట్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఓ పాఠశాలలోకి చొరబడిన యువకుడు పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన దారుణ ఘటన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఈ పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల రక్షణకే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. ఆదివారం మధ్యాహ్నం బెంగళూరులోని ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ఉన్న మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని మంత్రి లోకేశ్ పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దాదాపు 12 గంటల పాటు శ్రమించి సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. బాధిత బాలికను తన సొంత కూతురిలా భావించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగానే కాకుండా, తాను వ్యక్తిగతంగా, స్థానిక శాసనసభ్యురాలిగా పరిటాల సునీత అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా సంప్రదించాలని సూచించారు.రాప్తాడు పాఠశాలలో భవిత సెంటర్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో, నిందితుడు కార్మికుడి ముసుగులో లోపలికి ప్రవేశించి ఈ దారుణానికి పాల్పడ్డాడని మంత్రి తెలిపారు. ఈ దాడిని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, నిందితుడిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై దాడులకు పాల్పడే వారికి అదే చివరి రోజయ్యేలా కఠిన చర్యలు ఉంటాయని, ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.దాడి జరిగిన వెంటనే బాలికను ఆసుపత్రికి తరలించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడంలో తక్షణమే స్పందించిన పోలీసులను మంత్రి అభినందించారు.

TGTEL/26/A5513
వార్త దీపిక

# టీఆర్ఎస్ విభాగాల అధ్యక్షుల నియామకం

సంగారెడ్డి, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :




తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్ లోని తన కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించి నూతనంగా పార్టీ భాద్యతలు ప్రకటించి, నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి కలబ్గార్ దయాకర్ రెడ్డి ప్రతిపాదించి, బలపరిచిన నాయకులకు వివిధ హోదాల్లో పార్టీ బాధ్యతలు అప్పగించారు. నూతనంగా నియమితులైన వారు పట్టణ అధ్యక్షుడు చంద్రిక కరుణకార్, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు గౌరెడ్డి మనోజ్ రెడ్డి, నియోజకవర్గ ముస్లిం విభాగం మహమ్మద్ ముజాయిద్, నియోజకవర్గ న్యాయ రక్షణ విభాగం ప్రియారెడ్డి, విద్యార్థి విభాగం ఎం. రాహుల్, జర్నలిస్టు విభాగం సందీప్ కుమార్,
ఐటీ విభాగం కన్వీనర్ సాయికాంత్ గౌడ్, దళిత విభాగం కన్వీనర్ మన్ననవీన్, సోషల్ మీడియా విభాగం బి. వేణు, ట్రేడ్ అండ్ కామర్స్ విభాగం ఎన్. కృష్ణ మోహన్, హైదరాబాద్‌లోని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిసి, తమకు పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను ప్రతి ఒక్కరు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో పార్టీని విస్తరించి, అన్ని కులాలు, మతాలు, వర్గాలు, యువత, మహిళలు, రైతులు, కార్మికులను కలుపుకొని పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. నూతనంగా నియమితులైన ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేస్తూ తెలంగాణ రక్షణ సేన సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేస్తూ పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన పట్టణ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వివాహా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై. నరోత్తం

జహీరాబాద్, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :

కోహీర్ మండల పరిధిలోని పర్శపల్లి గ్రామం శివాలయంలో ఆదివారం జరిగిన గడ్డమీది రాసప్ప కుమారుని వివాహా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై. నరోత్తం పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు శివకుమార్, చెంగల్ జైపాల్, జానిమియా, మల్లప్ప, రాజు, ప్రభాకర్, పరమేశ్వర్, నారాయణ, రాజు, బక్కప్ప, మాణ్యప్ప తదితరులు పాల్గొన్నారు



# అల్గోల్ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎంపిక





## హర్షతిరేకల మధ్య అభినందన సభ

జహీరాబాద్, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :




తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆనందోత్సవాల మధ్య అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ హాజరై పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హల్గోల్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సుగా ఎంపిక కావడం గర్వ కారణమని పేర్కొన్నారు. ఈ గుర్తింపుకు సహాయ సహకారాలు అందించిన చైర్మన్ ఫహీం ఖురేషి, మైనార్టీ మంత్రి అజారుద్దీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పాఠశాల మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా వింటూ, ఉపాధ్యాయులు సూచనలు పాటిస్తూ భవిష్యత్తులో మంచి మంచి స్థానాలలో ఉండాలని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పాఠశాలలో ఘనంగా సర్దార్ పటేల్ జయంతి వేడుకలు

తాండూర్, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :

తాండూరు శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల లో భారతదేశ తొలి ప్రధానమంత్రి,ఉక్కుమనిషి,సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశంలోని అనేక సంస్థానాలను ఏకం చేసి దేశ సమగ్రతకు ఐక్యతకు పునాదివేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, విద్యార్థులందరు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత సమగ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోశాధికారి శ్రీ ప్రభు శంకరాచార్యులు, ప్రధానోపాధ్యాయులు, ఆచారి మాతాజీలు పాల్గొని విద్యార్థులు జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు.





# స్టాచ్యూ ఆఫ్ యూనిటీని సందర్శించిన బిజెపి నాయకులు

తాండూర్, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :

నక్సల్ విముక్తి భారత్ ని ఉద్దేశించి దేశవ్యాప్తంగా గుజరాత్ ఏక్తానగర్లో ఏక్తా దివస్ ప్రోగ్రాం జరుపుకోవడానికి వెళ్లడం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరెడ్ సంస్కృతిక కార్యక్రమం మన ప్రియతమ నేత భారత ప్రధాని నరేంద్ర మోది పాల్గొన్న ఈ కార్యక్రమంలో మన తాండూర్ నుంచి పాల్గొన్న బిజెపి ఫ్లోర్ లీడర్ 28వ వార్డు కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, 33వ వార్డు కౌన్సిలర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



# పట్టణంలో భారీ వాహనాలు ప్రధాన రహదారులపై నే పార్కింగ్..!

తాండూర్, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :



పట్టణంలోని ప్రధాన రహదారులు లారీలకు అడ్డగా మారుతున్నాయి. ఇందిరా చౌరస్తా నుండి విలేమోన్ చౌరస్తా వరకు ఉన్న ప్రధాన మార్గంలో సాయంత్రం వేళలో భారీ లోడ్ లారీలు నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపైనే లిపివేస్తున్నారు. దీంతో ఈ మార్గంలో నిత్యం ట్రాఫిక్ స్తంభించిపోతుంది. ప్రధాన రహదారులపైనే దర్జాగా లారీలను పార్కింగ్ చేస్తున్న అడిగే నాధుడే కరువాయాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలలు ముగిసి సమయంలో రోడ్డుపైన నిలిచి ఉంచుతున్న ఈ లారీల వల్ల పాఠశాల విద్యార్థులకు చిన్న పిల్లలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అదేవిధంగా వినాయక చవితి నుండి విలేమన్ చౌరస్తా వరకు వాహనాలు అడ్డదిడ్డంగా నిలబడి ఉండడంతో ట్రాఫిక్ సమస్యలు, జఠినంగా మారుతున్నాయి. ఇష్టా రాజ్యంగా వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి ఇప్పటికైనా స్థానిక పోలీసులు ట్రాఫిక్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి రోడ్లపై లారీలను నిలిపే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. మరోసారి ప్రధాన రహదారిపై లారీలను పార్కింగ్ చేయకుండా ఆంక్షలు గురించి ట్రాఫిక్ సమస్య నుండి తమకు ఉపశమనం కలిగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

TGTEL/26/A5513 వార్త దీపిక


# తాండూర్ లో మేధావుల మేధోమతనం..!

**తాండూర్, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :**

దేశం ప్రజాస్వామ్యం జాతీయ సమైక్యత ప్రజల భవిష్యత్తును ఎలా అనే కీలక అంశాలపై మేధావులు ఆలోచనలు ఒక చోట చేరితే ఈ సందేశం ఎంతటి ప్రభావాన్ని చూపుతుందో ఈ సభ నిరూపించింది. నా దేశం నా కుటుంబం అనే భావనను ప్రతిబింబిస్తూ సాగిన మేధావుల సమావేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దాదాపు నాలుగు గంటల పాటు నిర్విఘ్నంగా కొనసాగిన ఈ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మేధావులు ప్రముఖులు తమ అభిప్రాయాలను సలహాలను సూచనలను వెల్లడించారు. జాతీయ వాద భావాజాలం ఉప్పొంగిన వేదికగా ప్రజాస్వామ్య పరిరక్షణపై లోతైన చర్చకు వేదికగా నిలిచింది.

**పార్లమెంటుకు మేధావుల సందేశం ..**

సభలో మేధావులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు సూచనలు కేవలం సమావేశానికి పరిమితం కాకుండా దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైనా పార్లమెంటుకు చేరాలని సంకల్పం వ్యక్తం అయింది. ఈ కార్యక్రమంలో ఎంపీ. కొండ మేధావుల సూచనలను ఢిల్లీ పార్లమెంటు దృష్టికి తీసుకెళ్లేందుకు ముందడుగు వేయడం సభకు మరింత



ప్రాధాన్యతను తీసుకొచ్చింది.

**విజయవంతం వెనుక జిల్లా అధ్యక్షుడు కృషి**

మేధావులు ప్రముఖులు ఒకే వేదికపై తీసుకురా వడం సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించడం వెనుక బిజెపి జిల్లా అధ్యక్షుడు పాత్ర ప్రత్యేకంగా నిలిచింది. సమన్వయ విహారణ నాయకత్వంతో సభ విజయవంతం కావడంతో ఆయన కృషి ప్రశంసనీయంగా నిలిచింది. మొత్తంగా ఈ మేధావులు సమావేశం ఒక సాధారణ సభగా కాకుండా దేశం పట్ల బాధ్యత ప్రజాస్వామ్యమైన నిబద్ధత జాతీయ సమైక్యతపై ఆలోచనలను పంచుతున్న వేదికగా నిలచింది.

# భారత ఐక్యత శిల్పి సర్దార్ వల్లభాయ్ పటేల్

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అస్లాం ఫారోఖి

**జహీరాబాద్, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల జహీరాబాద్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో "జాతీయ ఐక్యత దినోత్సవం సేవ్ వాటర్- సేవ్ వరల్డ్ కార్యక్రమం ఉత్సాహ పూరిత వాతావరణంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అస్లాం ఫారోఖి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమం లో మరియు దేశం సమైక్యతను సాధించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అనితర సాధ్యమైన పాత్ర పోషించిరని అన్నారు. సుమారు 560 చిన్న చిన్న సంస్థానాలను భారతదేశం లో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక భూమిక నిర్వహించరని పేర్కొన్నారు. ఎలినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడనుందని, నీటిని వృధా చేయకుండా,ప్రజలు స్వచ్ఛందంగా నీటిని పొదుపు చేయాలనీ పిలుపునిచ్చారు.
విద్యుత్ శాఖ డి ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ " విద్యుత్ ను పొదుపుగా వాడాలని సూచించారు. విద్యుత్ వృధాను తగ్గించే మెలుకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.లచ్చయ్య, అధ్యాపకులు డాక్టర్ నరహరీ మూర్తి,విద్యుత్ శాఖ ఏ.డి నాగరాజు, డాక్టర్ పి. సురేందర్, ఎస్. రాములు, ప్రీతి, ముజఫర్ అలీ, జగన్మోహన్, తన్వీర్, ఆర్. బాలాజీ, బి. నాగరాజ్, రియాజ్ ఖాన్, పోలీస్ ప్రవీణ్, డాక్టర్ ఆర్.మదన్, సిద్ధప్ప, మస్రత్ బేగం, డా. ఇస్రత్ సుల్తానా, సత్యనారాయణ, మీరాజోద్దీన్, ముబిన్, ఫాతిమా బేగం, భవాని, ఇర్ఫానా బేగం విద్యార్థులు పాల్గొన్నారు .




# జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి..?

## ఈ పోరాటంలో మేమంతా సైనికులం..!






వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి

దేశంలో ఇందిరమ్మ పాలన మళ్లీ రావాలి..!

బీజేపీ చేస్తున్న ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాంలీలా మైదానంలో ర్యాలీ

రామ్ లీలా మైదానంలో జరిగిన



బహిరంగ సభలో

## జగ్గారెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేవరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన బహిరంగ సభ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జగ్గారెడ్డి భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఆయన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ర్యాలీ ప్రారంభం నుంచి బహిరంగ సభలో నేతల ప్రసంగాల వరకు తిలకించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశంలో బీజేపీ 'ఓట్ల చోరీ'కి పాల్పడిందని ఆరోపించారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోసం ఆయన సాగిస్తున్న పోరాటానికి మద్దతుగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాహుల్‌కు తోడుగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు కదులుతున్నారని అన్నారు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు మరువలేనివని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఇందిరాగాంధీ హయాంలో మాదిరిగా పేదలు సంతోషంగా జీవించే పాలన మళ్లీ రావాలని ఆకాంక్షించారు. యువత, మహిళలు, రైతులు సంతోషంగా ఉండాలన్నా, దేశ ప్రజలకు భద్రత కలగాలన్నా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అన్నారు. ఆ లక్ష్యం నెరవేరేవరకు కార్యకర్తలు పోరాటాన్ని ఆపవద్దని పిలుపునిచ్చారు. తన భార్య నిర్మలతో పాటు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ సభకు వెళ్లారని, తాను సంగారెడ్డిలో ప్రజలు, కార్యకర్తలతో కలిసి నేతల ప్రసంగాలను విన్నానని తెలిపారు. దేశ ప్రజలకు రాహుల్ గాంధీ హృదయంలో శాశ్వత స్థానం ఉంటుందని, వారి సంక్షేమం కోసమే ఆయన పోరాడుతున్నారని పేర్కొన్నారు.

# పాట్టిపల్లిలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**జహీరాబాద్, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :**

ఝరాసంగం మండల పరిధిలోని పాట్టిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతరావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# రామ్ లీలా మైదానం సభలో కాంగ్రెస్ నాయకులు

**సంగారెడ్డి, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరుగుతున్న నిరసన ధర్నా కార్యక్రమానికి హాజరైన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తోపాజీ అనంత కిషన్, జిల్లా ఎస్సి సెల్ కమిటీ చైర్మన్ గంగేరి శ్రీహరి ఈ ధర్నా కార్యక్రమంలో అనేక తెలంగాణ రాష్ట్ర నాయకులను కలవడం జరిగింది.




# పదవీ విరమణ తప్పని సరి

**సంగారెడ్డి, నవంబర్ 1, వార్త దీపిక న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న హరిత శనివారం పదవీ విరమణ పొందారు. మండల పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ పేట ప్రాథమిక పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించిన హరిత వీడ్కోలు పలికారు. అంతకుముందు పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు పి. రాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఎంఇవో విద్యా సాగర్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, టిఎస్ యూటిఎఫ్ జిల్లా సభ్యులు, ఎఎపిసి చైర్మన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ప్రిన్సిపాల్ హరిత ను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. గురువు శిష్యులు పాఠశాలలో పంచుకున్న ప్రేమ, అభిమానం తోటి విద్యార్థులతో తమ అనురాగాన్ని గ్లాస్ లను అందజేశారు. నీరు తాగుతుంటే గుర్తుకు వస్తుందని విద్యార్థులు అభినందనలు తెలిపారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984